వాట్సాప్ ద్వారా అప్పన్న దర్శనం టిక్కెట్లు

సింహాచలం, ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ): సింహాచలం శ్రీవరహాలక్ష్మి నరసింహ స్వామి వారి దర్శనం, ఆర్జిత సేవా టికెట్లు భక్తులకు అన్ లైన్ లభించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వాట్సాప్ సేవలో భాగంగా దేవాలయ సేవలు కూడా వాట్సాప్ లో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సింహాచలం శ్రీవరహాల లక్ష్మి నరసింహ స్వామి వారికి చెందిన అన్ని సేవలను వాట్సాప్ సేవలో లభిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి త్రినాధరావు తెలిపారు. వాట్సాప్ నెంబర్ 9552300009 లో సేవలు పొందాల్సిందిగా తెలిపారు. వాట్సప్ లో టికెట్ పొందిన వారు ఆలయంకు వచ్చేటప్పుడు టికెట్ జిరాక్స్ కాపీ తీసుకొని రావలసి ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఏయూ మెరైన్ ఇంజినీరింగ్‌లో వెంకటేష్‌కు డాక్టరేట్

విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి12(ఆంధ్రప్రభ): ఆంధ్రవిశ్వ విద్యాలయం డిపార్ట్ మెంట్ ఆఫ్ మెరైన్ ఇంజనీరింగ్ విభగంలో పరిశోధన చేసిన మదుత్తూరి వెంకటేష్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయరావు వెంకటేష్‌కు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. మార్గదర్శకులుగా ఆచార్య వి.వి.ఎస్. ప్రసాద్, ఆచార్య కె.రామ్‌జీ వ్యవహించారు. ఈసందర్భంగా విభాగం ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

మన పోరాటం

భర్త ఇంటిముందు మహిళ ధర్నా

కే.కోటపాడు, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) : పెళ్లి చేసుకుని కొన్నాళ్లు కాపురం చేసి కుటుంబ సభ్యులకు నీతో పెళ్లి ఇష్టం లేదని చెప్పి మొఖం చాటేసుకొని తిరుగుతున్న వరుని ఇంటి వద్ద పెళ్లి కుమార్తె ధర్నా చేసిన సంఘటన ఇది. మండలంలోని రొంగలి నాయుడుపాలెం గ్రామానికి చెందిన గుదే సురేష్, విశాఖపట్నం మధురవాడ ప్రాంతానికి చెందిన కాశీ స్వాతి ఇద్దరు కృష్ణా డిగ్రీ కాలేజీలో కలసి చదువుకునేవారు. చదువుకునే రోజుల నుండే ఇరువురు ప్రేమించుకుని కొన్నాళ్ల తర్వాత మధురవాడ రిజిస్టర్ కార్యాలయంలో పెళ్లి చేసుకున్నారు. అక్కడే ఒక ఇల్లు అద్దెకు తీసుకొని కొద్దికాలం కాపురం చేశారు. గత ఏడాది అక్టోబర్ 9న ఇంటికి వెళ్తానని చెప్పి సురేష్ తిరిగి రాలేదు. తన కుటుంబ సభ్యులకి ఈ పెళ్లి ఇష్టం లేదని తన తల్లిదండ్రులను ఒప్పించుకుని వస్తానని అప్పటివరకు వేచి ఉండాలని ఫోన్లో చెబుతుండే వాడు. కొద్దికాలం తర్వాత ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేయడంతో స్వాతి ఇల్లు ఖాళీ చేసి తన అన్నవారింటికి చేరింది. ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక సిఐటియు నాయకులను స్వాతి కోరింది. బుధవారం స్వాతిని వెంటబెట్టుకొని రొంగలి నాయుడు పాలెంలోని సురేష్ ఇంటికి చేరుకున్నారు.

స్వాతికి న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతులను విడగొట్టడం న్యాయం కాదని వారి ద్దరినీ ఒకటి చేయడానికి సహకరించాలని సురేష్ తండ్రి కొండబాబును సిఐటియు నాయకులు కోరారు. తన ఇంటి వద్ద ధర్నా చేసి ఇబ్బంది కలిగిస్తున్నారని కొండబాబు కె. కోటపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్వాతికి న్యాయం జరిగే వరకూ తాము వదిలిపెట్టేది లేదని సిఐటియు నాయకులు స్పష్టం చేశారు. పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను స్వాతి కుటుంబ సభ్యులు విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజ్‌కుమార్ గండి నాయనబాబు యర్రదేముడు స్వాతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఓపెన్ డే

ప్రతి బుధవారం సెంట్రల్ జీఎస్‌టీ కస్టమ్స్ గ్రీవెన్స్‌డే

(ఆంధ్రప్రభ - విశాఖపట్నం)

దీర్ఘకాలిక సమస్యలను సత్వరం పరిష్కరించడం కోసం ప్రతీ బుధవారం ఓపెన్ డే పేరుతో గ్రీవెన్స్‌డే ను నిర్వహించనున్నట్లు కస్టమ్స్ అండ్ సెంట్రల్ టాక్స్ విశాఖ జోన్ కమిషనర్ పి. ఆనందకుమార్ ప్రకటించారు. ట్రేడ్ ఫెసిలిటేషన్‌చర్యల్లో భాగంగా వాణిజ్యపరిశ్రమలకు చెందిన ఏ సభ్యుడైనా ముందస్తు సమాచారం లేకుండా ప్రతిపని దినమైన బుధవారం సెంట్రల్ జిఎస్ టి మరియు కస్టమ్స్ శాఖలోని ఏ సీనియర్ అధికారినైనా కలిసితమ ఫిర్యాదును తెలియజేయవచ్చని పునరుద్ఘాటించారు. ఇటువంటి పరస్పర చర్యలను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చూడటం కోసం, సందర్శక సభ్యులు తమ ఫిర్యాదు యొక్క సంక్షిప్త రాతపూర్వకసారాంశాన్ని తీసుకురావాల మారు. ఈ విషయం ఏ అధికారి వద్ద లేదా ఎక్కడ నిలిపివేయబడిందో ప్రత్యేకంగా సూచించాలన్నారు. ఇది ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడానికి సహాయ పడుతుందన్నారు. వాణిజ్య, పారిశ్రామిక సంఘాల సభ్యులం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏవైనా సమస్యలుంటే సెంట్రల్ జి ఎస్ టి కస్టమ్స్ శాఖ దృష్టికితీసుకురావాలని కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

గాజువాక,ఫిబ్రవరి12,(ఆంధ్రప్రభ): గాజువాక చినగంట్యాడ సబ్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలలో మెయింటైన్స్ లో భాగంగా శుక్రవారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని జోన్-2 డిఈ బీకె నాయుడు తెలిపారు. కణితి రోడ్డు, చైతన్య నగర్, ఎనత్‌నగర్, గొంతువానిపాలెం, ప్రశాంతి నగర్, మెహర్ నగర్, గ్రంధాలయం వీధి ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని తెలిపారు.

CHANGE OF NAME

I, Undersigned **NAGIREDDY PHANI SATYA SREEDEVI** (Old Name) W/o.Nagireddy Chayarka Prasad, R/o.32-10-81/15, F.No:302, Varma Residency, Venkateswara Colony, Sheelanagar, Behind SBI, Pedagantyada, Visakhapatnam 530012, Andhra Pradesh. Changing my name from **NAGIREDDY PHANI SATYA SREEDEVI** (Old Name) to **TIKKIREDDY PHANI SATYA SREEDEVI** (New Name) Hence forth I am being called as **TIKKIREDDY PHANI SATYA SREEDEVI** (New Name) W/o. Nagireddy Chayarka Prasad, for all purposes.

చిత్రలేఖనంలో దివ్య సాగర్‌కు జాతీయ స్వర్ణ నంది అవార్డు

ఎన్ఎడి,ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ): చిత్రలేఖనంలో విశిష్ట సేవలు అందిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన మైసూర్ విశ్వవిద్యాలయం ఆర్ట్ ప్రొఫెసర్ దివ్య సాగర్‌కు జాతీయ స్వర్ణ నంది అవార్డు వరించింది. ఈ మేరకు జాతీయ స్వర్ణ నంది తిరుమలై నృత్యోత్సవం2025 ఆంధ్ర యూనివర్సిటీ నార్త్ క్యాంపస్ గౌతమ్ బుద్ధ అంబేద్కర్ ఆడిటోరియంలో ఇటీవల శివానందలహరి పేరుతో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సినీ నటుడు సుమన్, ప్రసన్నకుమార్ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ చేతుల మీదుగా తిరుమలై, స్వర్ణ నంది అవార్డులు దివ్య సాగర్ కు ప్రధానం చేశారు. ఆయన తో పాటు నృత్యం లో పి.కుమారి, సంగీతంలో విజయ కుమారి, సేవారంగంలో తరుణ్, నంది అవార్డులు అందజేశారు. చిత్రలేఖనం అవార్డు గ్రహీత దివ్య సాగర్ చిత్రలేఖనంలో ఎన్ఏడి, కాకాని నగర్, కంచరపాలెం, గాజువాక, పరిసర ప్రాంతాల్లో ఎంతో మంది చిన్నారులకు చిత్రలేఖనంలో శిక్షణ ఇస్తున్నారు. ఇండియన్ ఆర్ట్ గ్యాలరీలో దివ్య సాగర్ పెయింటింగ్స్ ప్రదర్శనలో ఉండడం ఆయన నైపుణ్యానికి నిదర్శనమని పలువురు వక్తలు కొనియాడారు.

బీఆర్‌టీఎస్ నివాసితులకు తగిన న్యాయం చేయండి

విశాఖపట్నం,ఫిబ్రవరి12(ఆంధ్రప్రభ): అడివివరం రహదారి ఆర్‌డిపీ ప్రణాళికపై రైతులు, ప్లాట్ యాజమానులకు నష్టపరిహారం మంజూరుతో పాటు, భూమి కోల్పోయే ప్రతి వ్యక్తికి పారదర్శకంగా, న్యాయంగా పరిహరం అందించాలని 98వార్డు కార్పోరేటర్ పివి నరసింహం కోరారు. ఈ మేరకు బుధవారం వివిఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్‌గోపాల్‌ను కలసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీఆర్ మంజూరు, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం, పునరావాసం కోసం టీడీఆర్‌లు మంజేరు చేయాలని, ప్రస్తుతం గోశాల నుంచి అడివివరం వరకు జరిగిన బిఆర్‌టిఎస్ అభివృద్ధిలో రోడ్డు బాధితులకు ఇచ్చిన విధంగా అఫిడ్‌విట్లు ద్వారా అందజేయాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించకపోతే అడివివరం ప్రాంత ప్రజలం తా ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కదలిక ప్రారంభిస్తామని, నివాసుతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ విషయంపై వివిఎంఆర్‌డిఎ కమిషనర్ తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై వినతిపత్రం పరిశీలించిన వివిఎంఆర్‌డిఎ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ త్వరలోనే కమిషనర్‌తో మాట్లాడి తగిన న్యాయం చేస్తామన్నారు.

శాండ్‌విచ్ జనరేషన్‌లో ఆర్థిక భద్రతపై దిగులు

సీతంపేట,ఫిబ్రవరి12(ఆంధ్రప్రభ): తమ తల్లిదండ్రులకు, పిల్లలకు ఉత్తమమైనదాన్ని అందించాలనే దానిపై దృష్టి కేంద్రీకరిస్తూ, శాండ్‌విచ్ జనరేషన్ వారి సొంత భవిష్యత్తు గురించి సిద్ధంగా లేము అని భావిస్తూ ఉంటారు. ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన ఒక అధ్యయనము 60 మంది రెస్పాండెంట్స్ ఈ విషయానికి అంగీకరిస్తారని చూపుతుంది. ఎంత ఆదాచేశాను లేదా పెట్టుబడి పెట్టాను అనే దానికి సంబంధం లేకుండా, అది భవిష్యత్ కొరకు ఎప్పుడు సరిపో దు అని నాకు అనిపిస్తుంది. 35-54 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తులను శాండ్ విచ్ జనరేషన్ అంటారు, వీరు రెండు తరాల కొరకు ఆర్థికంగా సహాయ పడతారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే"** మరియు **"ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 24 ఫిబ్రవరి, 2025 (తేది)**న **మధ్యాహ్నం 12.30** నుండి **మధ్యాహ్నం 3.30** (వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు

క్ర. సం.	శాఖ పేరు	రుణఖాతా నెంబరు	ఖాతాదారు పేరు	చెల్లించవలసిన మొత్తం బకాయి	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	గాజువాక, విశాఖపట్నం (ఎపి)	xxxxxxxxxxxx3360	కాటాది దయానంద్	61683.04	02-జనవరి-25	14.8	14.4
2	అనకాపల్లి విశాఖపట్నం (ఎపి)	xxxxxxxxxxxx2479	చందక సత్తిబాబు	440972	04-నవంబర్-24	99.3	97
3	తగరపు వలస (ఎపి)	xxxxxxxxxxxx2878	పొట్నూరు తారకనిషాంత్	139303	04-నవంబర్-24	30.7	28.4
4	విశాఖపట్నం (ఎపి)	xxxxxxxxxxxx3775	రమేష్ మసాబత్తుల	42947.4	25-అక్టోబర్-24	12.1	11.2
5	ఎంవిపి కాలనీ, విశాఖపట్నం (ఎపి)	xxxxxxxxxxxx2116	యెలకల నందుబాబు	46607	30-జులై-24	11.6	11.4
6	కెజిహెచ్ రోడ్ విఐఎస్‌హెచ్ ఎపి	xxxxxxxxxxxx9502	గెడ్డమూరి సతీష్	35699	26-ఆగస్టు-24	7.7	7.54
7	విశాఖపట్నం (ఎపి)	xxxxxxxxxxxx5034	ఇంకొల్లు రాజేష్	60140	20-నవంబర్-24	15.9	15.5
8	గాజువాక, విశాఖపట్నం (ఎపి)	xxxxxxxxxxxx5551	కరణం సురేష్ బాబు	89988	02-జనవరి-25	24.4	20.2
9	నర్సీపట్నం ఎన్ఆర్ఎస్ఐ (ఎపి)	xxxxxxxxxxxxxx0108	జయ సూర్య ప్రకాష్ పాలిసేటి	115580	02-జనవరి-25	24.2	23.56
10	యెండాడ ఎపి	xxxxxxxxxxxxxx9527	పెంకి అనిల్	85038	02-జనవరి-25	20	19.8
11	సుజాతనగర్ బిఆర్ విఐఎస్ ఎపి	xxxxxxxxxxxxx1713	సిహెచ్ ఎన్ పూర్ణేశ్వరి	48442	20-నవంబర్-24	11.22	11.02

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేది మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. **మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం)** ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **27 ఫిబ్రవరి, 2025**న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942512191	సునీల్ కె.గోష్	తండ్రి జలాల్ అహ్మద్	సాయి హోం అపార్ట్‌మెంట్, ఆర్‌కె నగర్, పోలీస్ స్టేషన్ ఎదుట, గోపాలపట్నం (రూరల్) గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530027	29-06-2024	1,02,195.78

వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్